

## పల్లెరోడ్డు వెంట పచ్చని పందిళ్లు

**ఆత్మకూరు(ఎం), జూన్ 22 : సిద్దాపురం నుంచి ఆత్మకూరు(ఎం)కు వెళ్లే ప్రధానరోడ్డుకు ఇరువైపులా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో చేపట్టిన హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. నేడు ఏపుగా పెరిగి పచ్చదనం అల్లుకోవడంతో రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు, వాహనదారులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.**

### ఐదో సారి పాటిమట్ల పాల సొసైటీ
## చైర్మన్‌గా లక్ష్మీనర్సింహారెడ్డి



ఎన్నికైన చైర్మన్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డితో పాలకవర్గం సభ్యులు

మోత్కూరు, జూన్ 22 : పాటిమట్ల పాల ఉత్పత్తిదారుల సొసైటీ చైర్మన్‌గా ఐదో సారి రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామంలో సొసైటీ నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. పాలకవర్గం నూతన సభ్యులుగా బండ విజయ్‌రెడ్డి, మోతే రాధాకృష్ణ, దొండ మల్లేశ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికలో లక్ష్మీనర్సింహారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. సొసైటీ కార్యదర్శి ఎం విజయ్ రెడ్డి, డైరెక్టర్ రఘుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రాజాపేట పాల సొసైటీ చైర్మన్‌గా భాస్కర్ గౌడ్



భాస్కర్ గౌడ్

రాజాపేట, జూన్ 22 : రాజాపేట పాల సొసైటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాల సొసైటీ చైర్మన్‌గా సందిల భాస్కర్ గౌడ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. నూతన డైరెక్టర్లుగా రేగు అనిల్, బిళ్లకుదురు కృష్ణ, మంచాల స్వరూపలను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ డైరెక్టర్లు మేక మల్లేశం, సిగుళ్ల సిద్ధులు, మేక రమేశ్, కోయ యాదగిరి, అమ్మపురం పద్మ, చల్మల పల్లి నాగరాజు, మాజీ చైర్మన్లు దాచేపల్లి రాజు, సట్టు తిరుమలేశ్, గాండ్ల నర్సింగరావు, కాకల ఉపేందర్, చలమల్లపల్లి లక్ష్మణ్, దోమల బాల పోషయ్య, పూసరాజు, దార్ల కనకరాజు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

భువనగిరికలెక్టరేట్, జూన్ 22 : మండలంలోని పలు గ్రామాల్లో నేడు ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా హెచ్ఎండీఏ నిధులు రూ.9,50 కోట్లతో మండలంలోని చందుపట్ల, వీరవెల్లి, చీమలకొండూరు, ముస్త్యాలపల్లి, కూనూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.

## సర్వీసు రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి



రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్, జూన్ 22 : సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన అన్నారు. ఆదివారం పట్టణంలో అసంపూర్తిగా నిలిచిన సర్వీసు రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు పనులు ఆలస్యం కావడానికి ఈ ప్రాంత మంత్రి, ఎమ్మెల్యేనే కారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పనులకు రూ.1,14 కోట్లు విడుదల చేసినా వారి నిర్లక్ష్యంతో పను లు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులు సైతం నాణ్యత లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దూడల భిక్షంగౌడ్, రమనగోని శంకర్, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశ్, పాలెం అశోక్ గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, రిక్కల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలులో నుంచి కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలు

వలిగొండ, జూన్ 22: రైలులో నుంచి కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన గొల్నేపల్లి గ్రామ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..గొల్నేపల్లి వలిగొండ గ్రామాల మధ్య రైలుపై నుంచి పడిన వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో నల్గొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బాధితుడు మహారాష్ట్రలోని ఉదగిర్ గ్రామానికి చెందిన విజయ్ అనే వ్యక్తిగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై రామకృష్ణ తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ **సూర్యాపేట పాత మెయిన్** రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777625, 9182777635 | | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638 |


# చెరువు మట్టి లూటీ

★ ఎమ్మెల్యే సామేల్ సొంత గ్రామం నుంచే చెరువు మట్టి తరలింపు

★ ఎమ్మెల్యే వర్గం, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వర్గం బాహాబాహీ

★ యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజేశ్ తలకు గాయం

★ ఎమ్మెల్యే వర్గం నాయకుడు పవన్‌కు విరిగిన చేయి



ధర్మారం చెరువు నుంచి ఇటుకల బట్టీల కోసం మట్టిని తరలిస్తున్న లారీ

అడ్డగూడూరు, జూన్ 22 : అడ్డగూడూరు మండలంలోని ధర్మారం చెరువు అక్రమార్కులకు అడ్డాగా మారింది. అక్రమార్కులు అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతూ మట్టిని లూటీ చేస్తున్నారు. చెరువులోని మట్టిని తవ్వడానికి ఇరిగేషన్, పంచాయతి అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే అనుమతులు లేకుండా యథేచ్ఛగా చెరువులోని మట్టిని హిటాచీ, లారీలలో తరలిస్తున్నారు. చెరువులోని మట్టిని రైతుల పొలాల్లో సోసుకుంటుంటే అడ్డుపడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ధర్మారం చెరువు నుంచి భువనగిరి, ఆత్మకూరు(ఎం) మండలాలలో ఇటుకబట్టి నిర్వహించే వ్యాపారులకు చెరువు మట్టిని ఎమ్మెల్యే మందుల సామేల్ కనుసన్నలలోనే తరలిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు నారగోని అంజయ్యగౌడ్, కప్పల రాజేశ్‌తో పాటు మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనివారం సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. శనివారం రాత్రి కోమటిరెడ్డి వర్గానికి చెందిన కప్పల రాజేశ్, గూడెపు నాగరాజు ఎక్సావేటర్‌తో నింపిన లారీలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకు రాగా ఎమ్మెల్యే వర్గం నాయకులు వచ్చి లారీలను వేరే ప్రాంతానికి తరలిస్తుండగా కోమటిరెడ్డి వర్గం నాయకులు అడ్డం తగలడంతో ఇరువర్గాల నాయకులు బహబహీకి దిగారు. రాజేశ్‌కు తల పగిలి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే వర్గం నాయకుడు మేకల పవన్‌కు చేయి విరిగి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. ఎస్సై వెంకట్‌రెడ్డిని వివరణ కోరగా మేకల పవన్ ఫిర్యాదు మేరకు కప్పల రాజేశ్, గూడెపు నాగరాజు, గజ్జెల్లి రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



దాడిలో చేయి విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్



దాడిలో తీవ్రంగా గాయపడ్డ రాజేశ్



యాకరి ప్రశాంత్ (ఫైల్)

## యువకుడు ఆత్మహత్య

భూదాన్‌పోచంపల్లి, జూన్ 22 : కుటుంబ ఆర్థిక సమస్యలతో మనస్థాపం చెందిన యువకుడు ఊరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జూలూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. యాకరి సుశీలయాదయ్య దంపతులకు చెందిన ప్రశాంత్ (30) పెద్ద కుమారుడైన సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబం ఆర్థిక సమస్యలతో మనస్థాపనానికి గురైన ప్రశాంత్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురుకుల స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న తల్లి సుశీల సాయంత్రం ఇంటికి వచ్చి డోర్ తీసి చూడగా కుమారుడు ఊరేసుకుని మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. మృతుడి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

## వాటర్ ఫిల్టర్ ప్రారంభం

మోటకొండూర్, జూన్ 22: అమ్మనబోలు మదిర గ్రామమైన అబిద్‌నగర్‌లో వైఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ యెల్లంల సంజీవరెడ్డి సొంత ఖర్చులతో వాటర్ ఫిల్టర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ఫిల్టర్లు ఎంతగానో ఉపయోగపడుతాయని, ప్రజలకు వైఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరబోయిన మల్లేశ్‌యాదవ్, నెమ్మాని సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

## సూపర్‌వైజర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ, జూన్ 22: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసేందుకు సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉందని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఈవో రాజశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెటర్నరీ పాలిటెక్నిక్, డిప్లొమా, డైరీ సైన్స్ లేదా గోపాల మిత్రగా పనిచేసిన వారు అర్హులుగా పేర్కొన్నారు. 18 నుంచి 40 ఏండ్ల వయసు ఉండటంతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 26వ తేదీలోగా జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో ఉన్న డీఎల్‌డీఏ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు నెంబర్.85230 23423ను సంప్రదించాలన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

కట్టంగూర్, జూన్ 22: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని విన్నర్‌గా నిలిచిన నల్లగొండ జట్టుకు రూ.30వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు మిట్టపల్లి శివ రూ.20 వేల నగదుతో పాటు ఆయా జట్లకు షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజు, స్వామి, అంజన్‌కుమార్, సైదులు, లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని రోడ్డుపై పడిన కంటైనర్

వేములపల్లి, జూన్ 22: డివైడర్‌ను ఢీకొని కంటైనర్ వాహనం రోడ్డుపై అడ్డంగా పడిన సంఘటన నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్లు కాశీప్రభ, విజయ్‌రాజ్‌లు నల్లగొండ నుంచి తమిళనాడుకు వెళ్తుండగా.. ఆదివారం వేములపల్లి మండల కేంద్రానికి చేరుకోగానే కంటైనర్ డ్రైవర్ కాశీప్రభ నిద్రలోకి జారుకోవడంతో వాహనం అదుపుతప్పింది. దీంతో కంటైనర్ డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్ కాశీ ప్రభకు స్వల్ప గాయాలవ్వగా.. విజయ్‌రాజ్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. కంటైనర్ వాహనం రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో పోలీసులు క్రేన్ల సహాయంతో పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.



లింగానాయక్ కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి మహేందర్‌రెడ్డి

## బాధిత కుటుంబానికి గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శ

బొమ్మలరామారం, జూన్ 22 : వాలుతండా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగానాయక్‌కు ఇటీవల మాతృ వియోగం సంబవించింది. ఆదివారం మాజీ డీసీసీబీ చైర్మెన్ గొంగిడిమహేందర్‌రెడ్డి లింగానాయక్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గూదె బాలనర్సింహా, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజన్‌నాయక్, గొడుగు చంద్రమౌళి, వెంకటేశ్‌గౌడ్, బేద్యానాయక్,మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్, భిక్షపతి,బాలునాయక్, రామ్‌సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నెమిలేలో సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

రాజాపేట, జూన్ 22 : నెమిలే ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 1980- 81 బ్యాంచ్ ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుకునే రోజుల్లోని జ్ఞాపకాలు నెమరేసుకున్నారు. విద్యార్థులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు. అనంతరం రూ. 30 వేల విలువ గల బెంచీలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సాంబయ్య, గోవర్ధన్, అంజయ్య, శ్రీహరి, ప్రధానోపాధ్యాయులు నెమిలే భరత్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




మహేందర్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

వలిగొండ, జూన్ 22: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం పులిగిల్ల గ్రామంలో శనివారం సీపీఎం పార్టీ నాయకుడు మహేందర్ 4వ వర్ధంతి సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేదలు సంపాదనలో విద్యా, వైద్యానికి 85 శాతం ఖర్చు చేస్తున్నారని, కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఉచిత విద్య, వైద్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. విద్య, వైద్య అవకాశాలను ప్రభుత్వాలు ప్రజలకు నామమాత్రంగా అందిస్తూ కార్పొరేట్ శక్తుల ఆధ్వర్యంలో నడిచే విద్యా, వైద్యానికి సహకరిస్తున్నాయని విమర్శించారు. వేముల మహేందర్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, మాటూరి బాలరాజ్, సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, కొమ్మిడి లక్ష్మారెడ్డి, పైళ్ల గణపతిరెడ్డి, వాకిటి వెంకట్‌రెడ్డి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించండి

### సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్




రామన్నపేట, జూన్ 22 : అమెరికా యుద్ధోన్మాదాన్ని, బీజేపీ మతోన్మాదాన్ని వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో మండలస్థాయి రాజకీయ శిక్షణ తరగతలను ఆయన ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను లింగయ్య ఆవిష్కరించారు. సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జహంగీర్ మాట్లాడుతూ అమెరికా ప్రపంచంలో ఆయుధ సంపత్తిలో ఆధిపత్యం చేస్తూ ఇజ్రాయిల్ వంటి దేశాలతో విశ్వ మానవ విధ్వంసానికి పాల్పడుతుందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక విచక్షణ లేకుండా మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలను దెబ్బతీస్తున్నాడని అన్నారు. మనుషుల మధ్య మత వైషమ్యాలు సృష్టించి విచ్చిన్నకర పాలన కొనసాగిస్తున్న బీజేపీ విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సీపీఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ అన్నారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపసేందర్, బల్గూరి అంజయ్య, కూరెళ్ల నర్సింహ్మాచారి, బోయిని ఆనంద్, కందుల హన్మంతు, కల్లూరి నగేశ్, నాగటి ఉపేందర్, జంపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.




సీపీఐ మహాసభ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

## కరపత్రం ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి, జూన్ 22 : పట్టణ కేంద్రంలో టై అండ్ డై అసోసియేషన్ ఫంక్షన్ హాల్ వద్ద సీపీఐ పార్టీ జిల్లా సభ్యుడు బోడ సుదర్శన్ 11వ మహాసభ కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న భూదాన్‌పోచంపల్లిలో నిర్వహించే సీపీఐ మండల 11వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల పక్షాన నిరంతర పోరాటాలు సాగించేది సీపీఐ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడల భూషణ్, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, మండల సహాయ కార్యదర్శి ముసునూరి రాములు, రైతు సంఘం నాయకులు సాయిరెడ్డి, నాయకులు ముషం శివ, కంసాలి యాదగిరి, వంగరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తొలి బోనం జాతర విజయవంతం చేయాలి

రాజాపేట, జూన్ 22 : హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ కట్టమైసమ్మకు ఈ నెల 26న సమర్పించుకునే కుమ్మరుల తొలి బోనం జాతరకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, మండల కన్వీనర్ బోనాల వెంకటేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం కేంద్రంలో కుమ్మరుల తొలి బోనానికి సబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒరుగంటి గోపాల్, కుమ్మరి లక్ష్మణ్, జివికలపల్లి వెంకటేశ్, గుమ్మడివెల్లి రమేశ్, కట్కూరి వెంకటేశ్, నాగపూరి భాస్కర్, కృష్ణమూర్తి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కుమ్మరి తొలి బోనం జాతర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు